క్లుప్తంగా

ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

కోడేరు: మండలంలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశంకోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఉమఅస్రా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బైపీసీలో 40 సీట్లు, ఎంపీసీలో 40 సీట్లు, సీఈసీలో 40 సీట్లు, ఎంఈసీలో 40 సీట్లు, ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపటి నుంచి కంప్యూటర్ శిక్షణ

కొల్లాపూర్: రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14వతేదీ నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు ప్రారంభించనున్నట్లు సంస్థ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, శిక్షకుడు భీమయ్య ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు ఎంఎస్ ఆఫీస్, డీటీపీ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తునట్లు వివరించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వివరాలకు సెల్: 9177050558, 9989761951 నంబర్లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

వైద్య శిబిరం ఏర్పాటు



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ప్రశాంతి సన్నిధిలో ఆదివారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శిబిరంలో 457 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 295 మందికి షుగర్, 412 మందికి బీపీ, ఐదుగురికి ఈసీజీ చేశారు. 48 మందికి కంటి పరీక్షలు చేయగా 36 మందికి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం పంపిణీ చేశారు.

విద్యుదాఘాతంలో ఎద్దు మృతి

తాడూరు: విద్యుదాఘాతంలో ఎద్దు మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని ఆకునెల్లికుదురులో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బరిగెల మల్లయ్యకు సంబంధించిన ఎద్దు గ్రామం సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందింది. 20 రోజుల కిందట ఎద్దును రూ.లక్షకు కొనుగోలు చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

సంగీత, నృత్య శిక్షణ ప్రారంభం




వెల్దండ: ఐక్యత, వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి సంగీత నృత్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్‌దాస్, జనరల్ సెక్రెటరీ వనం విజయకుమార్, అభినవ్‌రెడ్డి, శ్రీరామ్, జ్యోతి, మంజుల, రవళి, ప్రసన్న, తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం

కల్వకుర్తిరూరల్: పేద విద్యార్థులకు అండగా ఉంటామని క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ అన్నారు. ఆదివారం కల్వకుర్తిలో క్లాస్‌మెట్ క్లబ్ డివిజన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా డివిజన్ కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజేందర్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కల్మిచర్ల రమేష్, లక్ష్మీనర్సింహారావు, శోభన్‌బాబు, శ్రీధర్, రాఘవేందర్, అశోక్, సతీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా మాతృ దినోత్సవం



అచ్చంపేట రూరల్: పట్టణంలోని రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మాతృదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి, అమ్రాబాద్ జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



కొల్లాపూర్‌లో ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్‌రూం నుంచి తీసుకొస్తున్న కార్మికులు



తాడూరులో..



చారకొండలో



ఊర్కొండపేట పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్‌ఐ

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఎన్నికల సామగ్రి పంపిణీ
- గ్రామాలకు తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది
- మోహరించిన పోలీసు బలగాలు



ఉప్పునుంతల జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రం

అచ్చంపేట/అచ్చంపేట రూరల్: పార్లమెంట్ ఎన్నికలు ఈ నెల13న సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ బూత్‌లకు ఒకరోజు ముందుగా ఆదివారం ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని తరలించారు. పార్లమెంట్ పరిధిలో నాగర్‌కర్నూలు, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, వనపర్తి, అలంపూర్, గద్వాల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఎన్నికల సామాగ్రితో పాటు సిబ్బందిని కేంద్రాలకు తరలించారు.

2,47,729 మంది ఓటర్లు

అసెంబ్లీ సెగ్మెంట్‌లోని అచ్చంపేట, లింగాల, అమ్రాబాద్, ఉప్పునుంతల, బల్మూర్, పదర, వంగూరు, చారకొండ మండలాల పరిధిలో 1,23,126 పురుషులు, మహిళలు 1,24, 598 ఇతరులు 5 మందితో మొత్తం 2,47,729 మంది ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 339 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు బందోబస్తు చేస్తున్నారు. ఒక అడిషనల్ ఎస్పీ, డీఎస్పీతో పాటు ఆరుగురు సీఐలు, ఎస్‌ఐలు, మూడు కంపెనీల కేంద్రబలగాలు, ప్రత్యేక పోలీసులు, రాష్ట్ర పోలీసులు మొత్తం 600 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

కల్వకుర్తి/కల్వకుర్తి టౌన్: పట్టణంలోని సీబీఎం కళాశాలలో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన సెక్టార్లలో ఆయా అధికారులు సెక్టోరియల్ అధికారుల వద్ద రిపోర్టు చేశారు. ఆదివారం ఉదయం నుంచి ఏఆర్వో శ్రీను పోలింగ్ సిబ్బందికి సూచనలు చేశారు. 271 ఓలింగ్ కేంద్రాలకు సంబంధించి పీఓలకు పోలింగ్ మెటీరియల్‌ను అందజేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని 271 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 271 మంది పీఓలు, 271 మంది ఏపీఓలు, పోలింగ్ కేంద్రంలో ఇతర విధులు నిర్వర్తించే మరో ఇద్దరు అధికారులు ఒక్కో పోలింగ్‌కు కేటాయించారు. అదేవిధంగా అన్ని పోలింగ్ కేంద్రాలను కలిపి 34 మంది మైక్రో అబ్జర్వర్లు, 27 సెక్టార్లు కలిపి 136 పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నారు. నియోజకవర్గంలో 271 పోలింగ్ కేంద్రాలలో 68 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించగా, వాటిని 31 లొకేషన్‌లలో వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రత్యేకంగా ఏఆర్వో పరిశీలన చేయనున్నారు. కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున సిబ్బందికి సూచనలు చేశారు. ఇద్దరు సీఐలు, 6మంది ఎస్‌ఐలు, 18 మంది ఏఎస్‌ఐలు, ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఇద్దరు పోలీస్ సిబ్బంది విధులలో పాల్గొననున్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ బస్సులను ఏఆర్వో శ్రీను ప్రారంభించారు.



కల్వకుర్తిలో పోలింగ్ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏఆర్వో శ్రీను



సూచనలు చేస్తున్న కల్వకుర్తి సీఐ నాగార్జున



లింగాలలో



అచ్చంపేటలో సామగ్రి పంపిణీ వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ పీజీ కళాశాలలో పోలింగ్ అధికారులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ సమక్షంలో ఈవీఎం యంత్రాల పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 7 మండలాల్లో మొత్తం 269 బూతులు ఉన్నాయి. వీటికి సంభందించి 282 ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఎన్నికల పర్యవేక్షణ కోసం 31 రూట్లు ఏర్పాటుచేశారు. వీటికి సెక్టోరియల్ అధికారులను నియమించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 450 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్డీఓ నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

అమ్రాబాద్: మండలంలోని 44 బూత్‌లకు 220 మంది, పదర మండలంలోని 19 బూత్‌లకు 95 మంది ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామగ్రితో చేరారు. ఆదివారం సీఐ శంకర్ నాయక్ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

తెలకపల్లి: మండలంలో 54 పోలింగ్ బూతులు ఉన్నాయని అధికారులు తెలిపారు. తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

చారకొండ: మండలంలోని 21 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ కేసీ ప్రమీల,ఎంపీడీఓ ఇసాక్ హేస్సేన్ తెలిపారు. మండలంలోని 9వ పోలింగ్ బూత్ మాడల్ పోలింగ్ కేంద్రంగా, 13 బూత్‌ను మహిళ ఆదర్శ పోలింగ్ కేంద్రంగా ఎంకైనట్లు వెల్లడించారు.

ఊర్కొండ: మొత్తం 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు ఊర్కొండపేట, మాదారం గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఎస్‌ఐ వీరబాబు పరిశీలించారు.

లింగాల: మండలంలో మొత్తం 30,904 మంది ఓటర్లు ఉన్నారు. 47 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఉప్పునుంతల: మండలంలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. మండలంలో మొత్తం 30483 మంది ఓటర్లు ఉండగా వారిలో 15496 మంది మహిళా ఓటర్లు, 14987 మంది పురుషుల ఓటర్లు ఉన్నాయి.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఇంద్రకల్, తుమ్మలసూర్, గోవిందాయిపల్లి, గుంతకోడూరు గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు ఎస్‌ఐ మహేష్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ తెలిపారు.

పోటెత్తిన భక్తులు



మైసమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

పెద్దకొత్తపల్లి: నాయనోనిపల్లి మైసమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం వివిధ ప్రాంతాల నుంచి గ్రామాలకు చేరుకున్న ప్రజలు మైసమ్మ దేవత దర్శనం కోసం ప్రైవేటు వాహనాలలో ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు బారులుతీరారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మొత్తం 10 వేల మంది భక్తులు అమ్మవారికి దర్శించుకునట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బస్సులను పోలింగ్ స్టేషన్‌లకు పోలింగ్ సిబ్బంది ఈవీఎంలను తరలించేందుకు ఉపయోగించడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు.

స్తంభించిన ట్రాఫిక్



పెద్దకొత్తపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఓటర్లు వివిధ ప్రాంతాలకు తరలివెళ్లారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం ప్రయాణికులతో కిటకిటలాడింది. బస్సులు రద్దీగా కనిపించాయి. బస్టాండ్ కూడలీలో ట్రాఫిక్ జాం అయ్యింది. గంటల తరబడి రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో భక్తులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

కూల్ డ్రింక్ దుకాణంలో షార్ట్‌సర్క్యూట్

లింగాల: మండల కేంద్రంలోని జబ్బార్ కూల్ డ్రింక్ దుకాణంలో ఆదివారం షార్ట్‌సర్క్యూట్ సంభవించింది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం దుకాణంలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఫ్రిజ్, కూలర్, గ్రైండర్లు, ఫర్నీచర్ ఇతర వస్తు సామాగ్రి కాలియాయి. తెల్లవారుజామున అకస్మాత్తుగా దుకాణంలో మంటలు చెలరేగాయి. స్థానికులు గమనించి మంటలను ఆర్పారు. మొత్తం రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు.

ముగిసిన క్రికెట్ పోటీలు



కల్వకుర్తిరూరల్: మండలంలోని పంజుగూలలో పోలె పర్వతాలు జ్ఞాపకార్థం నిర్వహించిన పంజుగూల ప్రిమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. మొదటి బహుమతి రూ.15వేలు వామికావారియర్స్ జట్టు, రెండో బహుమతి రూ.8వేలు బృతిచాలెంజర్స్ జట్టు కై వసం చేసుకున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకుడు శ్రీశైలం, మహేష్, యజమాని రమేష్‌గౌడ్, రమేష్, గణేష్, రాజు, ఉత్తమ బౌలర్‌గా సురేష్ ఉన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మన్ననూర్: రాష్ట్రంలోని దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ వడ్ఞ్యా రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏర్పాఉట చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు ర్యాంపులు, వీల్ చైర్స్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

వెల్దండ: ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. మండలంలో మొత్తం 39 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.

పీటీజీ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు

మన్ననూర్: స్థానిక పీటీజీ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో 3 నుంచి 9 తరగతులలో ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతిలో కొత్తగా ప్రవేశాలకు గానూ 80 సీట్లు అదేవిధంగా ఆయా తరగతుల్లో మిగులుగా ఉన్న సీట్ల భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 4వ తరగతిలో 44 సీట్లు, 5లో 47 సీట్లు, 6లో 38 సీట్లు, 7లో 48 సీట్లు, 8లో 39 సీట్లు, 9వ తరగతిలో 40 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నాయని వివరించారు. పాఠశాలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆదిమజాతి చెంచు విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రంతో పాటూ ఆధార్ కార్డు, బోనఫైడ్, టీసీధ్రుపత్రాలతో ఈ నెల (మే) 31లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం సెల్ నంబర్: 94909 57314 ను సంప్రదించాలని తెలిపారు.

ఓటు వేసే విధానంపై అవగాహన

తాడూరు: మండలంలోని అల్లాపూర్‌లో ఓటర్లకు ఓటు వేసే విధానంపై మాలమహానాడు రాష్ట్ర నాయకుడు జెట్టి చినవెంకటేష్ అవగాహన కల్పించారు. సరైన నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని వివరించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గ్రామస్తులకు అడిగిన పలు ప్రశ్నలను నివృత్తి చేశారు. సమావేశంలో గ్రామస్తులు శ్రీనివాసులు, మల్లేష్ తదితరులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న వెంకటేష్

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్: మండలంలోని దావాజిపల్లిలో అనారోగ్యంతో మృతిచెందిన కోనేరు రామచంద్రయ్య కుటుంబాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజా వైద్యులు డా.పగిడాల శ్రీనివాసులు ఆదివారం గ్రామాన్ని సందర్శించి మృతదేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వెంకటయ్యయాదవ్, సురేందర్‌గౌడ్, నర్సింహ, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

వనపర్తిటౌన్: జీవితంలో ఒక్క సారైన ముస్లింలు హజ్ యాత్రను చేయాలని కో-ఆప్షన్ సభ్యుడు గులాం ఖాదర్ ఖాన్ అన్నారు. ఈ మేరకు ఆదివారం హజ్ యాత్రకు బయలుదేరుతున్న అబ్దుల్ హకీం, రషీద్ ఇమాంలను పూలమాల షాలువాతో ఘనంగా సన్మానించారు. హజ్ యాత్ర జీవితంలో పుణ్యఫలమని, వనపర్తి, తెలంగాణ రాష్ట్ర బాగు కోసం ప్రార్థించాలని, హజ్ యాత్రను పూర్తి చేసుకొని క్షేమంగా తిరిగిరావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.నీలస్వామి, ఎర్ర శ్రీను, ఆరీఫ్, అనీస్ తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యం ధైన్యం

- మూతపడ్డ పశువైద్య కేంద్రాలు
- వైద్య సేవలు అందక మూగజీవాలు బలి



గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న పశువైద్య కేంద్రం



కోడేరులో శిథిలావస్థకు చేరిన పశువుల ఆస్పత్రి

కోడేరు: గ్రామాల్లో ఉన్న పశువులకు, మూగజీవాలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం పశువైద్య కేంద్రాలను ఏర్పాటు చేసింది. పశుసంపదను కాపాడుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండలంలో మొత్తం 6 పశువైద్య కేంద్రాలు నిర్మించింది. కాని దీనికి తగిన వైద్యులను నియమించకపోవడంతో అటెండర్లు వచ్చి రాని వైద్యం చేస్తున్నారు. నర్సాయిపల్లి, ఎత్తం గ్రామాల్లో సిబ్బంది లేకపోవడంతో పశువైద్య కేంద్రాలు మూతపడ్డాయి. మూగజీవాలకు వైద్య సేవలు అందక మృత్యువాత పడుతున్నాయి. వైద్యం కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

శిథిలావస్థలో భవనాలు

కోడేరు, ఎత్తం, రాజాపూర్, నాగులపల్లి, నర్సాయిపల్లి గ్రామాల్లో పశువైద్య కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి. కోడేరు పశువైద్య కేంద్రం శిథిలావస్థకు చేరడంతో పాత గ్రామపంచాయతీల్లో పశువైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల భవనాలు దెబ్బతినడంతో మూతపడ్డాయి. కొన్ని భవనాలకు కిటికీలు, తలుపులు సక్రమంగా లేవు. ప్రహరీ లేకపోవడంతో ఆస్పత్రి చుట్టూ గడ్డి పిచ్చి మొక్కలు పెరిగాయి. కొన్ని కేంద్రాలలో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో పక్కా భవనం నిర్మాణం కోసం 2014 సంవత్సరంలో ఆర్‌డీఎఫ్ కింద నిధులు మంజూరయ్యాయి. ప్రభుత్వ స్థలం లేకపోవడంతో అప్పట్లో ఆ నిధులు వెనక్కి వెళ్లాయి.

సిబ్బంది లేక ఇబ్బందులు

కోడేరు మండలానికి పశువైద్యులు ఇద్దరూ ఉండాలి. ప్రస్తుతం మండల కేంద్రంలో ఒక్కరూ మాత్రమే విధులు నిర్వహిస్తున్నాడు. మొత్తం 6 మంది అటెండర్ల పోస్టులకు నలుగురు మాత్రమే పని చేస్తున్నారు. ఇంకా 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వెటర్నరీ పోస్టు ఒక్కటి ఖాళీగా ఉంది. లైఫ్ స్టంట్ అసిస్టెంట్ ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎత్తంలో ఒక్క డాక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. ఆయా కేంద్రాల్లో వైద్యులను నియమించకపోవడంతో సహాయకులు పశువులకు వచ్చిరాని వైద్యంతో సేవలు అందిస్తున్నారు. దీంతో మండల రైతులు ఇబ్బందులు పడుతూ మండల కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు.

రైతుల అవస్థలు

మండలానికి మొత్తం కోడేరు ఇన్‌చార్జ్ డాక్టర్ విధులు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఉప కేంద్రాలు ఉన్నా క్షేత్ర సహాయకులు లేరు. కాంపౌండర్లను నియమించలేదు. దీంతో తప్పని పరిస్థితిలో గ్రామాల నుంచి వచ్చి మండల కేంద్రంలో వైద్యం కోసం వస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం గొర్రెలు 75343, మేకలు 3720, బర్రెలు 3849, ఆవులు 7553 ఉన్నాయని పశువైద్య సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సిబ్బందిని నియమించాలి



మండలంలో ఉన్న పశువైద్య శాలకు సరైన సిబ్బంది లేకపోవడంతో పశువులు మృత్యువాత పడుతున్నాయి. అధికారులు స్పందించి సిబ్బందిని వెంటనే నియమించేలా చర్యలు తీసుకోవాలి. శిథిలావస్థకు చేరినా భవనాలకు నిధులు మంజూరు చేయాలి.
– రాములు, రైతు, కోడేరు

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం



మండలంలో ఖాళీగా ఉన్న పోస్టుల గురించి పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. కోడేరులో పశువుల నూతన భవనం కోసం ప్రతిపాదనలు తయారు చేసి గతంలో అధికారులకు పంపించం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.
– భానుకిరణ్, డాక్టర్, కోడేరు

బీఆర్‌ఎస్‌తోనే క్రైస్తవుల అభ్యున్నతి

నాగర్‌కర్నూల్: బీఆర్‌ఎస్‌తోనే క్రైస్తవుల అభ్యున్నతి సాధ్యమని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శుభమస్తూ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీ ఓటు వేయాలో చర్చించారు. బీఆర్‌ఎస్ సెక్యులర్ పార్టీ అని ఆ పార్టీకే మద్దతు ఇవ్వాలని తీర్మానించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని పాస్టర్లు కోరారు. క్రైస్తవ ఉద్యమకారుల ఫోరమ్ కన్వీనర్ అనిల్ కొర్నేలీస్, క్యాథలిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, అధ్యక్షుడు ఆంద్రూస్, లూథర్ మోసెస్, జెరిపోతుల స్వామిదాసు, మోజెస్ దాస్, ఫిలిప్ థియోడార్, ఎంవీ జాన్సన్, మత్తయ్య, పాస్టర్లు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు